ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను కలిసిన కురుమ సంఘం నేతలు

బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

ప్రజలకు కురుమ సంఘం నేతల విజ్ఞప్తి

బచ్చన్నపేట, ఏప్రిల్ 1 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల నాయకులు, కురుమ సంఘం నేతలు ప్రజలను కోరారు. మండలంలోని కురుమ సంఘం నాయకులు సోమవారం భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నాయకులు జూకంటి కిష్టయ్య, ఏంటి శ్రీనివాస్, కరికె కరుణాకర్, మీస శ్రీనివాస్, మేకల రమేశ్, బియ్య ఆశోక్ విలేకరులతో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు క్యామ మల్లేశ్ విజయం కోసం అంకిత భావంతో పని చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో అమలు కాని హామీలను ప్రజలకు తెలియజెప్పాలన్నారు. పార్టీ అధినేత కేసీఆర్ హయంలో 'తెలంగాణ ఎట్లుండే.. నేడు కాంగ్రెస్ పాలన ఎలా ఉందో..' ప్రజలకు వివరించాలన్నారు. నేటికీ రైతులందరికీ రైతుబంధు పథకం అమలు కాని విషయాన్ని గుర్తించాలన్నారు. కేసీఆర్ పాలనలో విద్యుత్ కోతలు లేవని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సరఫరాలో తరుచూ అంతరాయం కలుగుతున్నదన్నారు. చెరువుల్లో నీరు లేక పంటలు ఎండిపోతున్నా కాంగ్రెస్ నేతలకు పట్టదన్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పి బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశ్ కారు గుర్తుకే ఓటేసి విజయం చేకూర్చాలని వారు కోరారు.

మద్దతు ధరకే ధాన్యం కొనుగోలు చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 1 : కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతికుమారి అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, పింకేశ్ కుమార్‌తో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాంతికుమారి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. వచ్చే రెండు నెలలపాటు జిల్లాలో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. గ్రామ, పట్టణ స్థాయిలో తాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు గ్రామ, మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణి, డీఎంహెచ్‌వో హరీశ్‌రాజ్, డీఆర్డీవో మొగులప్ప, డీఈవో రాము, డీఏవో వినోద్ కుమార్, సివిల్ సప్లై డీఎం ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముగిసిన టెన్త్ ఒకేషనల్ పరీక్షలు

హాజరైన విద్యార్థులు 747 మంది

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 1 : పదో తరగతి వృత్తి విద్య (ఒకేషనల్) వార్షిక పరీక్షలు జిల్లాలోని 8 పరీక్ష కేంద్రాల్లో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించిన పరీక్షకు 751 మంది రెగ్యులర్ విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 747 మంది పరీక్ష రాశారు. మిగతా నలుగురు గైర్హాజర్ అయినట్లు జిల్లా విద్యాశాఖాధికారి కే రాము తెలిపారు. చివరి రోజు జరిగిన పరీక్షకు 99.47 హాజరు శాతం నమోదైనట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని జఫర్‌గడ్, స్టేషన్ ఘన్‌పూర్, రఘునాథపల్లి పరీక్ష కేంద్రాలను డీఈవో రాము, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవి కుమార్ వేర్వేరుగా పరిశీలించారు. మిగతా పరీక్ష కేంద్రాలను మూడు ఫ్లయ్యింగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీ చేసినట్లు రాము వెల్లడించారు. జిల్లాలో పదో తరగతి వృత్తి విద్య పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, వెస్ట్‌జోన్ డీసీపీ, ఏసీపీలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది, మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల కంట్రోల్ రూమ్ తనిఖీ

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 1 : సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగానికి సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించే కంట్రోల్ రూమ్‌ను సోమవారం జిల్లా ఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌బాషా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీ-విజిల్ యాప్‌కు సంబంధించి ఇప్పటి వరకు నమోదైన ఫిర్యాదుల వివరాలను సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాల వారీగా నియమించిన ఫ్లయింగ్ స్క్వాడ్ (ఎఫ్ఎస్‌టీ) పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లో మూడు చొప్పున మొత్తం 9 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టాటిక్ సర్వేయిలైన్స్ టీమ్ (ఎస్ఎస్‌టీ) పని విధానాన్ని పరిశీలించి, సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, THIRUNAHARI SATYANARAYANA (New Name) previously called SATHYANARAYNA (Old Name) R/o H.No. 35-2-2, Gopalapuram, Opp: Grampanchayathi Office, Hanamkonda, Bheemaram (Rural), Po: KC Colony, Warangal Urban Dist-506015, TS india.
NTW-000

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★మెడికల్ షాప్ Boys/ ఫార్మసిస్ట్‌లు, GNM నర్సులు, O.T. Assts. కావలెను. సంప్ర: GUARDIAN HOSPITAL, ములుగు 'X' రోడ్, WGL. 12 to 2pm.
NTW-369

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

నవోదయలో కంచనపల్లి విద్యార్థికి సీటు

జగదీష్

రఘునాథపల్లి, ఏప్రిల్ 1: మండలంలోని కంచనపల్లికి చెందిన వల్లాల జగదీష్ జవహర్ నవోదయ స్కూల్‌లో 6వ తరగతిలో సీటు సాధించాడు. మండల కేంద్రంలోని సెంట్‌మేరీస్ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న జగదీష్‌కు సీటు లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. జగదీష్‌ను పాఠశాల యాజమాన్యంతో పాటు గ్రామస్తులు అభినందించారు. ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గ్రామానికి, పాఠశాలలకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- రైతులకు టోకెన్లు జారీ చేయాలి
- శిక్షణా శిబిరంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 1 : జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) రోహిత్‌సింగ్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కమిటీ బాధ్యులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కొనుగోళ్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించి శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ ధాన్యం ఏ-గ్రేడ్ క్వింటాలుకు రూ.2203, కామన్ గ్రేడ్ రకానికి రూ.2183 కనీస మద్దతు ధరగా చెల్లించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ ఏర్పడకుండా రైతులకు టోకెన్లు జారీ చేయాలని ఆయన సూచించారు. ఆరబెట్టిన ధాన్యంలో తేమ 17 శాతం ఉండేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణకు అవసరమైన తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించడానికి అవసరమైన హమాలీలు, రవాణా చేసే లారీలను సిద్ధం చేసుకోవాలని ఆయన కోరారు. వేసవి సీజన్ కావడంతో ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఇబ్బంది లేకుండా నీడ కల్పించేలా షెడ్డు లేదా టెంట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వారికి అవసరమైన కుర్చీలు, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు మరుగుదొడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్‌వో రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీఆర్డీవో మొగులప్ప, డీఎంవో నరేందర్‌రెడ్డి, సివిల్ సప్లై డీఎం ప్రసాద్, రైస్ మిల్లర్లు, లారీ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అధికారుల విధులకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హెచ్చరించారు. సీపీఎం జిల్లా నాయకులు కలెక్టర్ రిజ్వాన్ బాషా వైఖరిని నిరసిస్తూ ఆదివారం జిల్లా కేంద్రంలో ఆందోళన చేపట్టిన నేపథ్యంలో దీనిపై స్పందించిన కలెక్టర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి సువిధ పోర్టల్ పనిచేయడం లేదనే విషయమై జనగామ ఏఆర్‌వో (ఆర్డీవో)ను ఫోన్‌లో సంప్రదించారన్నారు. ఆర్డీవో ఫోన్ ఎత్తడం లేదని పేషీలో ఉన్న సీసీతో కనకారెడ్డి చెప్పినట్లు కలెక్టర్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సువిధ పోర్టల్, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు సంబంధించి కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఉందని, అక్కడికి వెళ్లి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని కనకారెడ్డికి సీసీ సూచించినట్లు పేర్కొన్నారు. అయినా కనకారెడ్డి వినకుండా సీసీతో దురుసుగా ప్రవర్తించి, తక్షణమే కలెక్టర్‌ను కలవాలని అమర్యాదగా మాట్లాడినట్లు కలెక్టర్ తెలిపారు. ఇదే విషయాన్ని సీసీ తన దృష్టికి తీసుకురాగా సీపీఎం నాయకుల్లో ఒకరిని మాత్రమే చాంబర్‌లోకి పంపించాలని కోరినట్లు పేర్కొన్నారు. దాంతో చాంబర్‌లోకి వచ్చిన కనకారెడ్డిని సువిధ పోర్టల్‌లో అనుమతి కోసం పెట్టుకున్న దరఖాస్తుకానీ లేదా దానికి సంబంధించిన వినతిపత్రంకానీ ఉంటే ఇవ్వమని అడిగితే తన వద్ద ఎలాంటి దరఖాస్తు పత్రాలు లేవని చెప్పినట్లు కలెక్టర్ తెలిపారు. అయినా కనకారెడ్డి వినకుండా తనతో దురుసుగా మాట్లాడారని తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులను బ్లాక్ మెయిల్ చేసేలా దురుసుగా ప్రవర్తించడం కనకారెడ్డికి సరైంది కాదని షేక్ రిజ్వాన్‌బాషా హితవు పలికారు. ఇలాంటి పరిణామాలు మరోసారి పునరావృతం అయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

రైతుల బాధలు తెలుసుకోలేని ఎమ్మెల్యే

- అవగాహన లేకుండా మాట్లాడుతున్న యశస్వినీరెడ్డి
- మాజీ మంత్రి ఎర్రబెల్లిపై అసత్య ఆరోపణలు మానుకోవాలి
- బీఆర్ఎస్ జిల్లా నేత సుందర్‌రాంరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి

దేవరుప్పుల, ఏప్రిల్ 1: రైతుల సమస్యలను తెలుసుకోకుండా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని, కర్షకుల బాధలు తెలుసుకోవడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వంటి నేతలు పొలాల వద్ద కొస్తే అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్‌రాంరెడ్డి అన్నారు. సాగునీరందక ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పి వారికి భరోసా ఇస్తే దీనిని ఓర్వలేని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందర్‌రాంరెడ్డి మాట్లాడుతూ రైతుల్లో భరోసా నింపేందుకు వచ్చిన కేసీఆర్‌పై ఎమ్మెల్యే ఆవహేళనగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. పంటలకు సాగునీరందించాలని 20 రోజుల ముందే తాము రైతుల పక్షాన ఆందోళనలు నిర్వహిస్తే యశస్వినీరెడ్డి క్షమాపణలు చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రెండు రోజుల్లో నీళ్లు విడుదల చేస్తామని నాడు హామీ ఇచ్చినా నేటికీ అమలు కాలేదన్నారు. పంటలకు సాగునీరందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. మరోవైపు ధరావత్‌తండాలో ఎండిన పొలంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావే నాలుగు బోర్లు వేయించి రాజకీయ లబ్ధికి యత్నించారని ఎమ్మెల్యే ఆరోపించడం సిగ్గుచేటన్నారు. 20 రోజుల క్రితమే పొలం వద్ద బోర్లు వేసినా చుక్కనీరు పడలేదని సుందర్‌రాంరెడ్డి తెలిపారు. దీనిపై అన్ని పత్రికల్లో వార్తలొచ్చాయని, ఇప్పటికైనా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి గమనించాలని సూచించారు. రైతుల సమస్యలను తెలుసుకోవాలంటే ఏసీ రూముల్లో కూర్చోవడం కాదు, గ్రామాల్లోకి రావాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ నాయకులపై ఆరోపణలు చేసే ముందు మీ కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలను చక్కదిద్దుకోండని హితవు పలికారు. మాజీ మంత్రి ఎర్రబెల్లిపై ఆసత్య ఆరోపణలు చేస్తే గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేశం, ప్రధాన కార్యదర్శి చింత రవి, యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్ నాయక్, నాయకులు జోగు సోమనర్సయ్య, సుడిగెల హనుమంతు, వంగ అర్జున్, తాటి నర్సింహులు, బొందుగుల సోమయ్య, తిరుమలేష్, ఆనంద్, నర్సింహ పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

జిల్లా సహాయ ఎన్నికల అధికారి పింకేశ్ కుమార్

మాట్లాడుతున్న పింకేశ్ కుమార్

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 1 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా అప్రమత్తంగా వ్యవహరించి విధులు నిర్వర్తించాలని జిల్లా సహాయ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ ఆఫీసర్లు (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ల (ఏపీవో)కు మొదటి విడత శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పింకేశ్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో పీవోలు, ఏపీవోల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఎన్నికల విధులు సజావుగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ శిక్షణకు నియోజకవర్గం నుంచి 280 మంది పీవోలు, ఏపీవోలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కొమురయ్య, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంట నష్టపోతున్న రైతులను ఆదుకోవాలి

భీమదేవరపల్లి, ఏప్రిల్ 1 : పంట నష్టపోతున్న రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు మద్దతు ధర రావడం లేదన్నారు. ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దొంగల కొమురయ్య, మాచర్ల కుమార్, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, అంబీరు కవిత పాల్గొన్నారు.

గుప్తనిధుల కోసం తవ్వకాలు

నెక్కొండ, ఏప్రిల్ 1: మండలంలోని వెంకట్ తండా గంగమ్మగుడి ఆవరణలో గుర్తుతెలియని వ్యక్తులు గుప్తనిధులకోసం తవ్వకాలు జరిపినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. గంగమ్మతల్లికి పసుపు, కుంకుమ, నిమ్మకాయలతో పూజలు చేసిన తర్వాత తవ్వకాలు చేసినట్లు తండావాసులు చెబుతున్నారు. గతంలోనూ ఈ ప్రాంతంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగాయని పేర్కొన్నారు.

గుప్తనిధుల కోసం తవ్విన ఆనవాలు

ఇంద్రసేనారెడ్డి సేవలు అభినందనీయం

జిల్లా విద్యాశాఖాధికారి రాము



డీఈవో రామును సన్మానిస్తున్న ఇంద్రసేనారెడ్డి

జఫర్‌గడ్, ఏప్రిల్ 1 : ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా అంకితభావంతో విధులు నిర్వర్తించిన ఇంద్రసేనారెడ్డి సేవలు అభినందనీయమని జిల్లా విద్యాశాఖాధికారి కే రాము అన్నారు. మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాలలో సోమవారం సీనియర్ సైన్స్ ఉపాధ్యాయుడు ఇంద్రసేనారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఇన్‌చార్జి హెచ్ఎం మంగు జయప్రకాశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాము మాట్లాడుతూ ఇంద్రసేనారెడ్డి మూడున్నర దశాబ్దాలుగా ఎంతో మంది విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. ఏపీటీఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రంరెడ్డి నర్సింహారెడ్డి, మండల నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

పాలకుర్తి, ఏప్రిల్ 1: బహుజన నాయకుడు, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 314 వర్ధంతిని జయప్రదం చేయాలని గౌడ జనహక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలోని పాపన్న విగ్రహం వద్ద మంగళవారం నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతికి గీత కార్మికులు తరలిరావాలని ఆయన కోరారు. సమ్మయ, దామోదర్, వెంకన్న పాల్గొన్నారు.

సమావేశానికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ శ్రేణులు

పాలకుర్తి, ఏప్రిల్ 1: హసన్‌పర్తిలోని కేఎల్ఎన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు పెద్ద సంఖ్యలో నాయకులు వెళ్లారు. వీరిలో పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు కడుదల కర్ణాకర్‌రెడ్డి, గణేశ్ తదితరులు ఉన్నారు.

వధువుకు పుస్తెమట్టెలు అందజేస్తున్న శ్రీనివాస్

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి సాయం

రఘునాథపల్లి, ఏప్రిల్ 1 : మండల కేంద్రానికి చెందిన నిరుపేద దండ్ల ఐలయ్య-ఎల్లమ్మ దంపతుల కుమార్తె మమత వివాహం సందర్భంగా ఉప్పల ఫౌండేషన్ చేయూత అందించింది. సోమవారం హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా వీరిని తమ నివాసానికి పిలిపించి వధువు పెళ్లికి మంగళసూత్రం, మట్టెలు, చీర, గాజులు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ నిరుపేదలకు సాయం చేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తాకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్‌ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పోకల శివకుమార్, సురేశ్ పాల్గొన్నారు.

ఘనంగా ఆర్బీఐ 89వ ఆవిర్భావ వేడుకలు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 1 : రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) 89వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం జిల్లా కేంద్రంలో కరెన్సీ నోటుపై అంబేద్కర్ ఫొటో సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సాధన సమితి నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాధన సమితి జాతీయ అధ్యక్షుడు పరశురామ్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంకు ఏర్పాటుకు ఆద్యుడు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ 'రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం' అని రాసిన పుస్తకం ఆధారంగా హిల్టన్, రాయల్, సైమన్ కమిషన్‌లు వాస్తవాన్ని గ్రహించి 1934లో రిజర్వ్ బ్యాంకు ఏర్పాటుకు చట్టం చేసినట్లు తెలిపారు. 1 ఏప్రిల్ 1935లో రిజర్వ్ బ్యాంకు అమల్లోకి తీసుకొచ్చి 1949 జనవరి 1న బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం ద్వారా భారత ప్రభుత్వం బ్యాంకులను జాతీయం చేసిందని పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంకు ఆవిర్భావ వేడుకల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ప్రదర్శించాలని కేంద్ర ప్రభుత్వానికి పరశురామ్ సూచించారు. నాయకులు ఆశీర్వాదం, ప్రసాద్, రఘు, మహేశ్ పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి'

బచ్చన్నపేట, ఏప్రిల్ 1 : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించేలా కృషి చేస్తామని కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి నూకల బాల్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేలా కార్యకర్తలు సహకరించాలని కోరారు. నాయకులు జంగిటి విద్యానాథ్, దిడ్డిగ రమేశ్, కనకయ్యగౌడ్, జంగిటి నరేశ్, అఖిల్, రమేశ్ పాల్గొన్నారు.

రహదారిపై ముళ్ల చెట్లను తొలగిస్తున్న పోలీసులు

ప్రమాదాల నివారణపై పోలీసుల దృష్టి

పాలకుర్తి, ఏప్రిల్ 1: శాంతిభద్రతల పరిరక్షణతోపాటు సేవా కార్యక్రమాల్లో పోలీసులు ముందుంటున్నారు. ప్రమాదాలు జరగకుండా ముదస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీనిలో భాగంగా పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై సాయి ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని విస్నూర్-మైలారం రహదారి మూలమలుపు వద్ద ప్రమాదాలు కాకుండా చొరవ తీసుకున్నారు. ఇక్కడ ఇరువైపులా ఉన్న ముళ్ల చెట్లను జేసీబీ సహాయంతో తొలగించారు. దీంతో స్థానికులు, వాహనదారులు సీఐ, ఎస్సైలకు కృతజ్ఞతలు తెలిపారు.

పర్యాటక పనుల్లో జాప్యంపై ఆగ్రహం

అధికారులు, కాంట్రాక్టర్‌పై కలెక్టర్ మండిపాటు

బమ్మెరలో పోతన సమాధి పనులను పరిశీలించిన కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

పాలకుర్తి రూరల్, ఏప్రిల్ 1: మహాకవి బమ్మెర పోతన స్మృతి వనం, పర్యాటక పనుల్లో జాప్యంపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆగ